# రెండో పెళ్ళి

సాయంత్రమయింది. మనసులో రైళ్లు పరుగెత్తటం మొదలెట్టాయి. ఎదురుగా ఉన్న ప్రతి జీవీ నన్ను పరిహసిస్తున్నట్టూ, నన్ను తేలికగా చూస్తున్నట్టూ కనుపిస్తోంది. ఇంక రెండుగంటలలో – ఇంకోసారి కాలుజారి పోతున్నాను. ఈసారి కాలు జారటంతో పూర్తిగా వంచకుడ నయిపోతాను...

ఆనాడు... కన్నీటితో...మరణావస్థలో నున్న కాంతకి నా వాగ్దానం గుప్పున జ్ఞాపకమొచ్చింది; "ఏమండీ, బాబును అమ్మణ్ణీ అన్యాయం చేయనని చేతిలో చెయ్యి వెయ్యండి" అని. చేతిలో చెయ్యివేయడం–ఆ చేతినే కాంత తన కళ్లకద్దుకోవటం – తరువాత కాంత చిరునవ్వుతో నన్నూ – చిట్టిబాబునూ – పక్కన నిలబడి ఏడుస్తున్న అమ్మణ్ణినీ వదలి...శాశ్వతంగా కళ్ళు మూయడం ఒకటి వెంట ఒకటి కళ్ళ యెదురుగా సినిమాలాగ కనుపిస్తున్నాయి. ఏం చేయను?

వారంరోజుల క్రితం... నేను ఎంత వద్దంటున్నా నామాట వినక – చుట్టాలు, పక్కాలు బలవంతాన ఈ సంబంధం స్థిరపరచారు. నా తల్లీ దండ్రీ నేనీ పెళ్ళి చేసుకోకపోతే కాశీ లేచిపోతామన్నారు. నాయింట పరిషేచనముకూడా చేయము అని ఖండితంగా చెప్పారు. ఆలోచనలో పడ్డది మనస్సు. ఆ రాత్రల్లా ఆలోచించాను. మనస్సు ఎటూ పాలుపోలేదు. ఎప్పుడు నిద్దరపట్టిందో నాకే తెలియదు. మిత్రుడు రామారావు వచ్చి లేపేవరకూ మెలకువ రాలేదు. లేచి చూచేటప్పటికి ఉదయం 8 గంటలయింది.

"ఏరా ఇంత మొద్దునిద్దర?"

"ఏంలేదురా. రాత్రి చాలాసేపువరకూ ఏదో ఆలోచనలో పడి నిద్రపట్టలేదు."

"ఏమిటబ్బా అంత ఆలోచనా"

"ఆ. ఆలోచనే...ఆలోచించి ఆలోచించి మతిపోతోంది కాని—"

"ఏమిటో చెప్పకుండా అట్లా బాధపడతావేరా."

"ఒరే రామం. కావలసినవాడివి కాబట్టి నీతో చెపుతున్నాను. నీ అభిప్రాయం నిర్మొహమాటంగా చెప్పు. అనుమానించకు ...ఏమిటంటే. ఎదురుగా లేనివాళ్లకు లేరుగదా అని అన్యాయం చేయటమా? ఎదురుగా ఉన్నవాళ్లను గురించి ఆత్మద్రోహం చేసుకోవటమా?"

"ఊ. సరేగాని ఒక్క విషయం నే నడుగుతా, నివ్వు సమాధానం చెప్పు. నివ్వు మాట్లాడుతున్నది అధమపక్షం నీ కర్థమవుతోందా అని?"

"బహుశా అర్థంకావటం లేదేమో కూడాను. అందుకనే నిన్ను పట్టుకువేళ్లాడటం. ఏం చెప్పనురా భాయీ. చనిపోయిన కాంతతో పిల్లల కన్యాయం చేయనని మాటయిచ్చాను. ఇప్పుడు పెళ్ళిచేసుకోమని అమ్మా నాన్నా మొండిపట్టు పడుతున్నారు. ఈ విషయంలో నీ సలహా—"

"ఈ విషయంలో నేను పెద్దగా నీతో తర్కించలేనుగాని నాకు తోచిన సలహామాత్రం చెపుతాను. నీ తల్లీ దండ్రీ పెద్దవాళ్లయారు. నీ తల్లిసంగతి నీకు తెలుసుగా–ఒకరోజు లేస్తే ఒకరోజు పడకవేయటం. అందువల్ల పిల్లపోషణ ఎంత అధ్వాన్నంగా ఉందో నీవు చూస్తూనే ఉన్నావు. అనుకోగూడదుగాని నీ తల్లికూడా రేపో మాపో అన్నట్లుగా ఉంది. దైవం సరిగా చూడక ఆమె కేదయినా అయితే, నీ కుటుంబ పరిస్థితి ఏమిటి? నీ తండ్రిని చూసేదెవరు? నీ పిల్లలగతేమిటి? పోనీ వెనక బోలెడంత నిల్వలుంటే నౌకర్లూ చాకర్లూ పెట్టి చేయించుకోవచ్చు. ఇప్పుడున్న పరిస్థితి చూస్తే ఉద్యోగం గనుక పోయిందంటే పొయ్యిలో పిల్లిలేచే విధమే లేదయ్యో. అటు ఉద్యోగమే చూసుకుంటావా...ఇటు పిల్లలు, తండ్రి సంరక్షణే చూసుకుంటావా? ఏమిటి మాట్లాడవు.. "

"ఊ.....అయితే కాంతకిచ్చిన వాగ్దానం?"

"వాగ్దానం...వాగ్దానం నిలబెట్టుకోవని ఆదర్శవంతు డవుదామనుకుంటున్నావా [illegible] బ్రదర్! ఆదర్శాలూ, ఆదరణలూ [illegible] మాటలు సాగినవాళ్లకుగాని, కా[illegible] ఖరీదు చెయ్యనివాళ్లకు మనకెలా సాగుతాయి చెప్పు. కాకపోయినా ఆ వ్యక్తి...వాగ్దానం చేయించుకున్న వ్యక్తి. ఆవిడ ఎప్పుడో ఈ కష్టాలన్నీ వదలి వెళ్లిపోయింది. వెడుతూ తన పిల్లలకోసం తాపత్రయపడిందిగాని, నీసుఖం, కుటుంబపరిస్థితులనుగురించి ఆట్టే ఆలోచించలేదు. అర్థి నా పరిస్థితు లనుకూలించనప్పుడు నీవేం చేయగలవు? పిల్లలెలా సుఖపడతారు? నీ వెన్నన్నా చెప్పు భాయీ! ఈ పిల్లల సంరక్షణా, వంటా పెట్టూ మొదలైనవన్నీ ఆ ఆడవాళ్లకే తగునుగాని మనం చస్తే చేసుకోలేము. అందుకే వాళ్ళను 'గృహలక్ష్మి' అన్నారు పెద్దలు ... ఏమో నబ్బా నా ఉద్దేశంమాత్రం మళ్లీ ఒకయింటివాడవయితేనే బాగుంటుందని.

"మరి పిల్లలకు సుఖం లభిస్తుందంటావా?"

"లభించదని నీవు అనగలవా? ఓయి వెర్రివాడా! ప్రపంచంలో అందరు సవతితల్లులూ రాక్షసులేనంటావా? ఉదాహరణకి చూడు మా అమ్మపోయేటప్పటికి నేను నాలుగేళ్ల పిల్లవాడినట. నిజానికి మా అమ్మ ఉన్నా ఇప్పటి అమ్మదగ్గరఉన్న గారాబం, స్వతంత్రం ఉండేవి కావేమో?"

"సరే – అయితే"

రామారావు ఇంకా ఏమేమో లోకాభిరామాయణం చెప్పి ఆఫీసుటయిమైపోతోందని వెళ్ళిపోయాడు. ఆలోచనలోపడి చివరకు రామారావు చెప్పినదే మంచిదని తోచి వివాహానికి తలపడ్డాను.

వివాహం అయిపోయింది. కాని నాకు మాత్రం అడుగడుగునా ఏదో చెప్పరాని భయం ఆవేదనా కలుగుతూనే వచ్చాయి. నాకాంతకు నేను చేసినవాగ్దానం తలపుకు వస్తూనే ఉంది. వశిష్ఠులు చదివే ప్రతి


కేశముల సౌందర్యాభివృద్ధికి
కాష్మీర్-కుసుం
ఇష్టమైన సూనెలో నానబెట్టుడు
సుగంధ చర్మరక్షణ మలాము
సౌంటలక్స్
దురద, గజ్జలు, కాళ్లు, మొటిమలకు
ప్రేమలీలా
ప్రసిద్ధమైన మైసూర్ ఊదువత్తులు
నంజనగూడు-పండ్లపొడి
ఫ్యాక్టరీ వారి
నమ్మకమైన 60 ఆయుర్వేద ఔషధములు.
ఏజంట్లు : యు. చెధ్ కంపెనీ,
54, బందరువీధి; మద్రాసు
బ్రాంచి : గాంధీనగర్. విజయవాడ-2

# రెండో పెళ్లి

మంత్రం నా కాంత గొంతుకలోనుంచి వచ్చే ఆనాటి మాటలు గానే స్ఫురిస్తున్నాయి. ఈ జరుగుతున్న వివాహపు అనుభవాలన్నీ ఆరేళ్ళక్రితం ... నా కాంతతో జరిగినవే. నా కాంత ఎంతో అందకత్తె అని, ఆమె సాహచర్యం నా భాగ్యమని - భూమిమీద నా అంత అదృష్టవంతుడు లేడనీ - ఏవేవో ఆశలతో అప్పుడు ఆ వివాహం జరిగింది. ఆరేళ్ల అనుభవం అనంతరం ఆ ఆశలన్నీ అడియాస లయినాయి. విధి తారుమారయింది. ఈనాడు మరల అదే వివాహం,.. కాని నా కాంతతో కాదు. ఆనాటి ఆలోచనలూ లేవు. కేవలం ఒక దోషిలాగ, చెయ్యరాని తప్పు చేస్తున్న అపరాధిలాగ - కూర్చుండి పోయాను. నా అపరాధానికి ఈ వివాహం ఒక శిక్షలా గుంది. ఒకటి రెండుసార్లు ఆ అమ్మాయి వైపు తలెత్తి చూశాను. అంత చక్కటి పిల్లకు నేను భర్తగా తగనేమోననిపించింది. కాని ఆ అమ్మాయి కూడా విచారంగా కూర్చున్నట్టే కనిపించింది. కామెర్లవాడికి ప్రపంచమంతా పచ్చగానే ఉంటుందిట. లేక నున్నటి ఆ అమ్మాయి చెక్కుటద్దాలలో నా ముఖమే అలా ప్రతిబింబిస్తోందా? ఏది ఎట్లా ఉన్నా ఆ రెండు రోజులూ నన్ను జైలులో పెట్టి మూడవరోజున విడుదల చేసినట్లనిపించింది.

వివాహమయిన మరునాటి రోజునుంచి ఎన్ని విధాల ప్రయత్నించినప్పటికీ కాంతతో గడిపిన జీవితం మరపురావటం లేదు సరిగదా, ఈ వివాహం చేసుకోవటం ఏదో పెద్ద నేరం చేసినట్టుగా ఆత్మ ఘోషిస్తోంది. ఇవాళ వద్దుపొమ్మనటానికి ఇది బజారులో వస్తువు కాదుగదా! ఆనాటి మూడుముళ్లతో స్వయంగా మెడకు ఒక గుదిబండ తగిలించుకున్నట్లయింది. ఆ వివాహం, ఎందుకు చేసుకున్నానా అని చాలా బాధపడుతున్నాను. ఆరోజు రామారావు రాకపోయినా బాగుండిపోయేదేమో. వాడు చెప్పిన మాటలూ ధోరణీ నన్ను ఎక్కువగా వివాహంపైకి మనస్సు మళ్లించాయి. ఏదైనా చేతులు కాలినతరువాత ఆకులు పట్టుకోవడమే!

పాపం! ఆ అమ్మాయి పెండ్లిచేసుకుని ఏదో స్వర్గసుఖ మనుభవిద్దామని అనుకుని ఉంటుంది. తప్పేముందీ? ప్రతివాళ్ళూ యౌవనంలో అలా అనుకోవటం సహజమే గదా! నేననుకోలేదా, కాంతతో పెళ్ళి రోజున?

సరే. పెద్దలవారంతా కలసి రెండో వివాహానికికూడా లగ్నం ఏర్పాటుచేశారు. ఆ నిర్భాగ్యపు రాత్రి యిదే. అప్పటికే సాయంత్రం ఏడుగంటలయింది.. రోట్లో తలపెట్టి రోకటిపోటుకు దడవటం దేనికి?

ఇంతలో బాబూ, అమ్మడూ పరుగెత్తుకొచ్చి ఒకళ్లు నడుం, ఒకళ్లు మెడ చుట్టేశారు. "మాకారా నాన్నగారూ! తాతయ్య అంటున్నారుగదా. ఇవాళ మేము మీదగ్గర పడుకోకూడదట. బయట బల్లమీద పక్కేస్తారుట. అక్కడ తమ్ముడూ నేనూ పడుకోవాలిట...మమ్మల్ని ఒక్కళ్లనీ పడుకోబెడితే మాకు భయం కాదుటండీ. మీరేమో లోపల పడుకోవాలేం...నాన్నగారూ! మేముగూడా మీదగ్గర పడుకోవద్దూ"

ప్రపంచం గిఱ్ఱున తిరిగినట్లనిపించింది. ఈ రెండేళ్లనుంచి, అంటే తల్లి పోయినప్పటినుంచీ వీళ్ళిద్దరూ నాదగ్గరే తిండీ, పడకానూ. పాపకు అయిదేళ్లు. బాబుకు మూడేళ్ళు. నేను చేస్తున్న ఈ పనికి ఈ పసికూనలు శిక్ష అనుభవించాలా? ప్రతి రాత్రి ఈ కూనలు నా డొక్కలో దూరి, ఆ చిట్టికాళ్ళు నాపై వేసి తల్లి పోయిన దుఃఖాన్ని కూడా మరిచి ఏదో అవ్యక్తమయిన ఆనందాన్ని పొందుతూ అలా నిద్దర పోయేవారే! అటువంటి ఈ కూనల్ని-కళ్లు తెరవని కూనల్ని నా స్వలాభానికి గురి చేయడమా? చేసిన ఈ తప్పు సరిదిద్దుకునేదెలా? కూర్చున్న పళంగా భూకంపం వచ్చి నన్ను లోపలికి ఈడ్చుకుపోయినా బాగుండిపోను.

"ఏమిటి నాన్నగారూ మాట్లాడరూ? మీదగ్గరే పడుకుంటామండీ" అన్నది పాప.

"ఊఁ. నేనూ బబ్బ్వొంత" అన్నాడు బాబు. ఉలిక్కిపడి మళ్ళీ మామూలు ప్రపంచంలో పడ్డాను.

"అలాగేనమ్మా. నాదగ్గరే పడుకుందురు గాని......నాదగ్గరే పడుకుందురు గాని. ఎవ్వరూ వేరుచేయలేరు" అని ఏమేమో అని నా పిల్లల్ని హృదయానికి హత్తుకున్నాను. భగభగ మండే మంటలో ఉన్నా నాకింత బాధగా ఉండేది కాదు. ఎవరేమన్నా ఏమనుకుంటున్నా బిడ్డల్ని మాత్రం నా గదిలోనే పడుకోబెట్టుకోటానికి నిశ్చయించుకున్నాను. ఆ గదిలోనే ఇంకో మంచం వేయమని ఆదేశించాను. ఈ ఆదేశానికి కొంతమంది నవ్వుకున్నారు, కొంతమంది జాలిపడ్డారు. ఎవరేమనుకుంటేనేం నా బిడ్డలకు మాత్రం ఏనుగెక్కినంత సంబరం వేసింది.

జరగవలసిన తతంగమంతా కష్టంగానే తేల్చేశారు పెద్దలు. నేను గదిలోకి వెళ్ళాను. 'పిల్లలిద్దరూ దొంగనిద్దర పోతున్నార'ని బలవంతాన మూసుకున్న వాళ్ల కళ్ళే తెలుపుతున్నాయి......నా ఆవేదన పాపం! వాళ్ళకేం తెలుసు? రేపు సవతి తల్లి చేతుల్లో నానా బాధలు పడేప్పుడు గానీ, ఈ తండ్రిని—ఈ నిర్భాగ్యపు పనిచేసిన నరరూప రాక్షసుణ్ని – వెయ్యివిధాల తిట్టుకోరూ? పెళ్ళి మంచంమీద కూర్చున్నాను. ఇద్దరూ పకపకా నవ్వుతూ "నాన్నగారూ మేం నిద్దరపోలా. ఉత్తినే మిమ్మల్ని గమ్మత్తు చేయటానికి బబ్బున్నాము" అన్నారు.

ఇంతలో బయటనుంచి ఎవరివో ఏవో అస్పష్టంగా మాటలు వినపడ్డాయి - "ఈ కుమ్మరాంకూడా ఏమిటమ్మా ఇప్పుడూ-" అని నా పిల్లల నుద్దేశించి. నాకు వళ్ళు మండిపోయింది. వెంటనే వెళ్లి ఆవిడను జుట్టు పట్టుకొని తందామనిపించింది. కాని ...ఆవేశం అణగదొక్కుకున్నాను. ఒకళ్లనని ఏం ప్రయోజనం? తండ్రి అన్నవాడిని నేనే ఇంత కిరాతకానికి ఒడిగట్టినప్పుడు, ఎవరో పరాయివాళ్లు ఏదో అన్నారని సిగ్గుపడడం దేనికి?

"పడుకోండి బాబూ" అని వాళ్ళను నిద్రపుచ్చుతున్నాను పిల్లలు క్రమంగా కళ్లు మూసుకుంటున్నారు......ఎదురుగా శోభనపు మంచం. ఆ మంచంమీద నా కాంతి.. కళ్లనీళ్ళతో నావైపూ, తన పిల్లల వైపూ చూస్తున్నట్లు అనిపించింది. నాకు కళ్లనీళ్ళు తిరిగాయి. కొత్త అత్తవారు పెట్టిన బట్టలతో కన్నీళ్లు అద్దుకున్నాను. అంతకన్న ఏంచేయగలను? ఈ జరుగుతున్న తంతు కాంతకు ఎంత కష్టంగా ఉందో తన నిమిత్తమై వచ్చిన కళ్ళనీళ్లుకూడా పరాయివారు పెట్టిన బట్టలకు అంటకూడదో - అన్నట్లు బట్టలమీద పడ్డ కన్నీళ్లు ముత్యాల్లాగ క్రింద జారిపోయాయి.

ఇంతలో తలుపు చప్పుడయింది. ఎవరో కొత్త పెళ్లికూతురిని లోపలికి పంపి బయట తలుపు వేశారు...ఆనాడు కాంతకూడా ఇట్లాగే వచ్చింది. నూతన వధువును ఆహ్వానించలేకపోయాను. ఎంతయినా నాకు ఒక చెల్లెలిని చూసినట్లుగా ఉందిగాని ఆ భావమే కలగటంలేదు...చాలాసేపు నిలబడిఉంది. పాపం పిచ్చిపిల్ల! నేను కలుగజేసుకొని ఏమైనా అంటానని—ఏవేవో కబుర్లు చెప్పి తనను ఆనందింపజేస్తానని అనుకుంటూ ఉంటుంది. కాని నేను దిగాలుపడి చూడటం తప్ప ఏమీ అనలేకపోయాను. ఆమెకూడా, బహుశా నేను పలకరించలేదనే కారణంచేత కావచ్చు - విచార

ముఖంతో అలాగే నిలబడిపోయింది షుమారు పావుగంట గడిచింది...ఎంతసేపు ఈ మౌనం? చివరకు మగవాడి కనుక నేనే తెగించాను ఒకసారి ఏదో ప్రారంభింపబోయేసరికి, ఆమాట గొంతుకలోనే ఉండిపోయింది అతి కష్టంమీద అన్నాను – "ఆ మంచంమీద కూర్చో–" అని మారు మాట్లాడకుండా పోయి కూర్చుంది. ఏమి చేయాలి నేను? ఏమిటి కర్తవ్యం? దగ్గరగా వెళ్లి మాట్లాడదామా అనుకున్నాను కాళ్లు స్వాధీనం తప్పి నిలబడలేకపోయాను ఎలాగో లేచి నిలబడాను ఒకే ఒక అడుగు ఆ మంచంవైపు వేశాను రాధ – అంతే నూతన వధువు – ఎందుకో నాకేసి బెరురుగా చూసింది ఇంతలో బాబు కెవ్వున కేకవేసి ఏడుపు ప్రారంభించాడు ఏమిటి అపశకునం? – కాదు కాదు – ఏమిటి సూచన? నా చర్యను అరికట్టడానికి శాంత ప్రయత్నమా? వెంటనే వెళ్ళి బాబును జోకొట్టబోయాను. వాడు ఏడుపు మానలేదు. చివరకు నేనుగూడా వాడిపక్కన పడుకుని పొట్టలోకి లాక్కున్నేవరకూ వాడు ఏడుపు మానలేదు రాధవైపు చూశాను మనస్సులో ఏముందో ఎవరికి తెలుసు? మనిషిమాత్రం నిశ్చలంగా కూర్చుని ఉంది. మా నాన్నగారనే వారు – దేవుడేదిచేసినా మన మేలుకొరకే – అని ఈ సంఘటనతో ఏం మేలుజరుగుతుంది...; అయినా ఏమిటీ నా వెర్రిగాని, అన్ని శాస్త్రాలకు అన్నే వేళలా అర్థాలుంటాయా? ఏవేవో ఆలోచనలతో నాకూ నిద్రపట్టింది.

తెల్లవారు ఝామున కొద్దిగా మెళకువ వచ్చింది రాధవైపు చూశాను. ఒక ప్రక్కగా వరిగి నిద్రపోతోంది చంపల మీద కన్నీటి చారికలు ఇంకా అలాగే ఉన్నాయి బహుశా నా చర్యను నిరశిస్తూ– తనమీద నాకు ప్రేమలేదని రూఢిచేసుకొని– విచారించి విచారించి నిద్దరపోయి ఉంటుంది కేవలం ఒక్కసారి నేను కాలు జారినందుకు ఎన్ని ప్రాణులు విచారించవలసి వచ్చింది! నా తప్పిదానికి నేను



పొడుగు నీడలు

—ఫోటో: ఎస్. ఎస్. శర్మ (తేలప్రోలు)

# రెండో పెళ్లి

ఎన్నిసార్లు తిట్టుకున్నానో లెక్కలేదు. తల గోడకేసి బాదుకోవాలనిపించింది......

గడియారం నాలుగు గంటలు కొట్టింది. ఎవరో తలుపు తట్టుతూ "రాధా, రాధా" అని పిలిచారు. రాధ ఉలిక్కిపడి లేచింది. ఒకసారి నావైపు చూసి, ఒక నమస్కారం పెట్టి వింపాదిగా వెళ్లిపోవటం — నేను క్రీగంట కనిపెట్టాను...ఒక గండం గడిచినంత పనయింది...బరువుగా నిట్టూర్చాను. కాని ఎన్నాళ్లు ఈవిధంగా! ఒక రోజా, రెండు రోజులతో పోయేది కనకనా... బయట ఎవరో ఆమెను ఏవేవో గుచ్చిగుచ్చి అడుగుతున్నారు. కాని ఆవేమీ తనకు సంబంధించనట్లుగా ఎవరికీ ఏవిధమయిన సమాధానం ఇవ్వలేదు రాధ. ఎవరి దారిన వాళ్లు చక్కాపొయ్యారు. ఆ సందర్భంలో రాధమీద నాకు చాలా గౌరవం ఏర్పడ్డది. ఆమె ధర్మమా అని రాత్రి జరిగిన విషయం పూసగుచ్చినట్లు చెప్పలేదు.

మరునాడు—రాత్రి ఎనిమిది గంటలయింది. నేను కూర్చుని పిల్లలకు జోకొట్టుతున్నాను. తలుపు తీసుకుని ఎవరో లోపలికి వచ్చారు. ఆవిడ ఎవరో రాధవైపు చుట్టమయి ఉంటుంది. సుమారు నలభై యేళ్లుంటాయి. లోపలికి వచ్చింది. ఆవిడగారు వచ్చే ధోరణి చూసి నా ప్రాణాలు ఎగిరిపోయాయి. రాత్రి జరిగినది రాధ చెప్పిన మీదట ఆవిడగారు హుటాహుటి నామీదకు దండయాత్రకు వచ్చిందేమో ననుకున్నా. కాని అటువంటిదేమీ జరగలా. ఆవిడ సరాసరి పందిరిమంచం క్రిందనున్న ఒక పెట్టె బయటకు లాగింది. పెట్టెపై 'రాధ' అని రెండక్షరాలున్నాయి. పెట్టెలోది మంచి సిల్కుచీర ఒకటి తీసుకుని పెట్టె మూతవేసి మంచంకిందకు తోసి వెళ్లిపోయింది. బ్రతుకుజీవుడా అనుకున్నాను. కాని ఆ చీర పట్టుకెళ్లడంలో, చీరమడతల్లోనుంచి ఏదో జారిపోవటం ఆవిడ చూచుకోనేలేదు. పిలిచి ఇద్దామా అని దానిని పైకి తీసేసరికి ఆవిడ వెళ్లిపోనే వెళ్లిపోయింది...తీరా చూస్తే అదొక కవరు... చూపు అప్రయత్నంగా పైవిలాసంమీద పడ్డది.—"ప్రియమైన రాధకు... ప్రేమాశీస్సులతో—రఘు" అని ఉంది. వణకుతున్న చేతులతో లోపలి ఉత్తరం తీశాను. అక్షరాలు ముత్యాలులాగ చెక్కబడిఉన్నాయి. ...ఉత్తరం చదవటం ప్రారంభించాను.

"ప్రియమైన రాధకు,

రాధా! ఎంత బాధతో నీకీ ఉత్తరం వ్రాస్తున్నానో చెప్పలేను. నీ పెండ్లికి నీ అన్న రాలేదేమని బాధపడకు. పెళ్లి నీకీ అవద తప్పించాలని ఎంతగానో ప్రయత్నించాను. ఈ రెండో పెళ్లి సంబంధం వద్దంటూ కన్నీరెట్టుకుని చూసిన నీ ముఖం నేనింక ఈజన్మలో మరిచిపోలేను. అవును. నీ యీడుకు జోడైన సంబంధం తేలేకపోయాను. నువ్వు నోరు తెరిచి అన్నందుకైనా నీకీ ఉరి తప్పించలేకపోయాను. అయినా ఒకళ్ల ననవలసిన పనేముంది? ఇద్దరు పిల్లల్ని కన్నతండ్రే కనికరించక, నీ కుత్తుక ఉత్తరించడానికి సిద్ధపడ్డాడు. చివరికి నీకు అతడి పాలపడాల్సిన గతి పట్టింది. పాత చెప్పులు పారేసి కొత్త చెప్పులు కొనుక్కున్నట్టు రెండో పెళ్లికి తయారయాడు. ఇలా జరుగుతుందని నేను కలలోనైనా తలచలేదు. అయినా నీ భర్త కఠినుడు కాడేమో! చాలామంది వల్ల విన్నాను—అతడు మంచివాడని. కాని కేవలం తన యింటి దాసిదానిగా—అంటే తన పిల్లల సంరక్షణకోసం ముసలాడి పోషణకోసం చేసుకుంటున్నాడని విని చాలా బాధపడ్డాను. కాని ఏం చేస్తాం? నిన్ను బలియివ్వడం జరిగిపోయింది. సాధ్యమయినంతవరకూ నీ భర్త ఆశయాలతో ఏకీభవించి జీవితం సుఖవంతం చేసుకోటానికి ప్రయత్నించు.

(౭౬-వ పేజీ చూడండి)


## ఆంధ్రపత్రిక

### జయ ఉగాది సంచిక

ప్రముఖ రచయితల వ్యాసములు, పద్యములు, త్రివర్ణ చిత్రములు, నాటికలు, మొదలయినవానితో, జయ ఉగాదినాటికి వెలువడుచున్నది. తెలుగు కథానికల పోటీలో గెలుపొంది ప్రచురణ పోటీకి పంపబడిన నాలుగు కథలూ ఉగాదికానుకగా పాఠకులకు అందజేస్తున్నాం. జయ సంవత్సర పంచాంగముతో, వెల రూ. 1 లు మాత్రమే.

మీ సమీపమునగల 'ఆంధ్రపత్రిక' ఏజంటువద్దగాని, మాకు వ్రాసిగాని వెంటనే మీ ప్రతి రిజర్వు చేసుకోండి.

పోస్టుద్వారా పంపుటకు ప్యాకింగు, పోస్టేజీలకు. అ. 1౬ అదనము.

మేనేజరు, ఆంధ్రపత్రిక.

# ★ రెండో పెళ్లి ★

(8-వ పేజీ తరువాయి)

నీసుఖమే నాసుఖం ఇంతకంటె ఎక్కువ వ్రాయలేను...ఒకందుకు మాత్రం నవ్వొస్తోంది. మా రాధకు అప్పుడే యిద్దరు పిల్లలన్న మాట! చివరి పరిహాసానికి కోప్పడకు.

నీ అన్న,
రఘు.

ఈ ఉత్తరం పూర్తి చేసినమీదట రాధమీద నాకు అమితమయిన కోపం వచ్చింది. ఇది అంత యిష్టంలేని పెళ్లా? ఆమె ఎవరినైనా ప్రేమించిందా? ఛీ! ఈ ఆడజాతిని నమ్మనే కూడదు...ఇంతలో చాచి వీపుమీద చరిచినట్లు ఒక ఆలోచన స్ఫురించింది. 'మగజాతిని నమ్మవచ్చా' అని. భార్య పోగానే స్వసుఖంకోసం – రెండో పెళ్లికి సిద్ధమయిన నన్నేమనాలి? నేను చేసిన నిరవాకంఏమిటి? మొగవాడై పుట్టినంతమాత్రాన ప్రేమించడం పెళ్లాడడం అనే విషయాలలో నిరంకుశుడన్నమాట! ఆడవాళ్లయినంత మాత్రాన ఆహక్కులు వాళ్లకు లేకుండా పోతాయన్న మాట...ఆ ఉత్తరంవల్ల ఆమె అన్న రఘు ఎంత బాధపడుతున్నాడో అర్థమయింది.

ఇంతలో తలుపు చప్పుడయింది...రాధ లోపలికి వచ్చింది. ఎవరో తలుపు వేసే వారు. నేనుమాత్రం ఈ ఉత్తరం కనబడనీయకుండా మడిచి జేబులో పెట్టుకున్నాను. రాధ అలాగే నిలబడి వుంది.

"అలా కూర్చో రాధా"

మంచంమీదపోయి కూర్చుంది. నేను దగ్గరగా వెళ్లాను. ఎలా ఉపక్రమించాలో అర్థం కాలేదు. నన్ను చూచినరాధ కొంచెం దూరంగా జరిగింది. నేనేంచేయాలో తెలియక దిక్కులు చూస్తున్నాను. అప్రయత్నంగా రాధవైపు చూచాను. రాధ కళ్లనీళ్లు కారుస్తోంది. ఉలిక్కి పడ్డాను.

"ఏమిటిరాధా అది?"

రాధ వెక్కి వెక్కి ఏడ్వ నారంభించింది. పిల్లలిద్దరూ నిశ్చింతగా నా పక్కమీద నిద్రపోతున్నారు. తిరిగి రాధ ముఖంవంక చూశాను. ఆ ముఖాలు మూడింటిలోనూ ఏదో అనురూప బాంధవ్యం కనపడింది నా కంటికి. ముగ్గురూ ఇప్పుడు నిస్సహాయులు. నేను చేసినపనికి నాకే విరక్తికలిగింది. రాధ ఇంకా ఏడుస్తూనే ఉంది.

మెల్లిగా జేబులోనుంచి ఉత్తరం తీసి రాధచేతి కిచ్చాను. "ఇది నీదే. ఇక్కడ పడి ఉంది" అన్నాను.

రాధ ఉలిక్కిపడింది. ఉత్తరం నేలమీద పడింది. చెంగులో ముఖం కప్పుకుంది.

"ఇందుకేనా?" అని అడిగాను.

తలెత్తి నా ముఖంలోకి చూసింది. కన్నీట తడిసిన ఆ ముఖం తళతళ లాడింది. "నన్ను క్షమించండి"

"కాదు. నన్నే నువ్వు క్షమించాలి."

రాధ మౌనంగా నేలవంక చూసింది. ఆ చెంపలపైన కన్నీరు తుడవాలనిపించింది. దగ్గిర చేరబోయాను, ఆమె దూరంగా జరిగింది. విరక్తిభావంతో ఒకసారి పిల్లలవంక చూశాను. ఆమెకూడా అటే చూసింది.

"ఒకటి కోరతాను మిమ్మల్ని. అనుగ్రహిస్తారా?"

"తప్పకుండా. చెప్పు. నువ్వెవరినైనా ప్రేమించావా?"

"కాదు కాదు" అంటూ తలాడిస్తూనే తన నోటికి వేలడ్డు పెట్టుకుంది.

"అయితే ఏమిటో చెప్పు."

"రాత్రి చేసిన మేలే ఈ రాత్రి కూడా అనుగ్రహించండి."

"రాత్రి...ఏం చేశాను?"

"ఆ మంచంమీద పడుకున్నారుగా ... అలాగే ఈ రాత్రికూడా."

ఇది రాధకు మేలా! ఇలా సంసారం ఎలా గడుస్తుంది? పిల్లలకేదో దిక్కు దొరుకుతుందని, నా జీవితానికి తెలుగుబాట అవుతుందని ఎంతో ఆశపెట్టుకున్నాను. ఇం విధంగా పరిణమించింది.

"సరే రాధా! ఒక విషయం అడుగుతాను చెప్పు. నీ కోరిక చెల్లిస్తాను. కాని ఇది ఈ ఒక్క రాత్రితోనే తీరిపోయేదికాదుగా?"

"అవును...కాని..." అంటూ ఆమె ఆగిపోయింది. ఒకసారి పిల్లలకేసి చూసింది. కళ్లు తుడుచుకుంది.

"జరిగిన అన్యాయం చాలు".

నాకు కోపం ఆవేదన ఒక్కసారి ముంచుకు వచ్చాయి. కాని నిగ్రహించుకున్నాను. "ఎవరికి? నీకా?" అని అడిగాను.

"కాదు, పిల్లలికి! ఇంక ఏ పిల్లలకీ వద్దు! పిల్లలూ వద్దు!" ★

---

భారతదేశం చూడడానికి వచ్చిన ఒక అమెరికన్ హిమాలయ పర్వతాల్లో యాత్ర చేస్తున్నాడు. ఆప్రదేశం చూపించడానికి వచ్చిన యు. పి. మనిషి ఒకడు అమెరికన్‌తో ఇలా అన్నాడు:

"ఈ పర్వతాలు ఇలా ఏర్పడ్డానికి ఎన్నో లక్షల ఏళ్లు పట్టిందట."

"అలాగా? చాలా పెద్ద ప్రాజెక్టే. మీ గవర్నమెంటుకి చాలా ఖర్చయి ఉంటుంది."

* * *

ఒకడు ఒకకొట్లోకి వెళ్లి "పొద్దున ఇక్కడ నాగొడుగు మర్చిపోయానా?" అని అడిగాడు.

"తెలియదండీ, ఎలా ఉంటుంది మీగొడుగు?" అడిగాడు కొట్టువాడు.

"నా గొడుగులాంటిదైతే నా కరవాలేదు. ఏదో ఒకటి ఇవ్వండి."

---


— అమృతమువంటి —

## అనంగప్రభాయాకుతి

సుందరమైన యౌవ్వనానికి, ప్రకాశవంతమైన తేజస్సుకు, ఉత్తమమైనది, ధాతువును గట్టిపరచి వృద్ధిచేయును. బలహీనతచెందిన నరములకు శక్తి ని, పటుత్వమును చేకూర్చును. సుఖమైన దాంపత్యజీవితమునకు ఉత్తరవాదముగలపంజీవి.
30 మాత్రలు రు. 10. 15 మాత్రలు రు. 5.

మదనమంజరి ఫార్మసీ

184, తైనాబజారు రోడ్డు. మద్రాసు–1.
విజయవాడ–శ్రీధీవాన మెడికల్ స్టోర్సు–పార్కురోడ్డు
రాజమండ్రి–ఈశ్వరదాస్ & కో. మెయిన్‌రోడ్డు
నెల్లూరు:– ఆర్యన్ ఫార్మసీ–ట్రంకురోడ్డు.
ఇతర కేంద్రాలల్లో ఏజెంట్లు కావాలి

## నపుంసక తైలం

అంగనరములు బలహీనతచెంది, చిన్నదైన అంగి యథాప్రకారమై పూర్తి సౌఖ్యమును అనుభవించుటకు 48ఏండ్లుప్రఖ్యాతి చెందిన గ్యారంటీ మందు. 1 సీసా రూ 10/-లు. వి. పి. రూ 1-4-0
కావలసినవారు రు 1/4 ముందుగా పంపేది.
డా॥ రత్నం నన్సు మెడికల్ హాల్,
మలక్‌పేటబిల్డింగ్స్, హైద్రాబాదు–(దక్షణ్)